


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 15 డిసెంబర్ 2025 10 పేజీలు




# రెండో దశ పంచాయతీ పోలింగ్ ప్రశాంతం



- ఉదయం 7 గంటల నుంచే ఓటర్ల రద్దీ
- ఎన్నికల నిర్వహణలో అధికారుల జాగ్రత్తలు
- పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత
- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగింపు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జరిగిన రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు సాగగా, అనంతరం క్యూలో నిలబడ్డ ఓటర్లు తన ఓటును వినియోగించుకునేలా రెండు గంటల పాటు అదనపు సమయం కల్పించారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు తెల్లవారుజామునే కదలికతో కిక్కిరిశాయి. ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉత్సాహంతో మహిళలు, వృద్ధులు కూడా భారీగా పాల్గొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడికక్కడ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. సున్నిత, అత్యంత సున్నిత కేంద్రాల్లో అదనపు ఫోర్స్‌ను మోహరించడం, మొబైల్ టీములు పర్యటించడం వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అంచనా వేసిన ఫలితాలు వెలువడటం ప్రారంభమయ్యాయి. రెండో దశలో విజయం సాధించిన అభ్యర్థుల శిబిరాల్లో ఆనందోల్లాసం నెలకొంది. గ్రామ వీధుల్లో డప్పుల శబ్దం, మద్దతుదారుల నినాదాలు, పూలదండలతో అభినందనలు సందడి చేశాయి.

(వివరాలు లోపలి పేజీల్లో)










## ప్రశాంతంగా రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

### - సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శాంతియుత



వాతావరణంలో కొనసాగుతోంది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, రెండవదశ ఎన్నికలు జరుగుతున్న ఐదు (05) మండలాల్లోని పలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆదివారం ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీపీ గౌష్ ఆలం ఎన్నికల నిర్వహణకు కేటాయించిన పోలీసు సిబ్బందిని, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, (మిగతా 2లో)

## బిజెపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### - మల్కాజ్‌గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్

**సూర్య, జమ్మికుంట రూరల్**

2లో





# బిజెపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**సూర్య, జమ్మికుంట రూరల్**

బిజెపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మల్కాజ్ గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని నాగంపేట, బిజిగిరిషరీఫ్, విలాసాగర్, సైదాబాద్, జగ్గయ్యపల్లి, మాచనపల్లి, మడిపల్లి గ్రామపంచాయితీలలో బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి మల్కాజ్ గిరి, ఎంపి మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, పాలన సామర్థ్యంలేని ప్రభుత్వం నిధుల సాకుతో రాష్ట్రంలో సంక్షేమం వెనుకబడిపోయిందన్నారు. రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయితీలలో అభివృద్ధి పడకేసిందన్నారు. పంచాయితీల సమగ్ర



అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం చిల్లి గవ్వ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను గ్రామాలలో వార్డు మెంబర్ మొదలుకుని పంచాయితీ సర్పంచ్ వరకు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతానని ఈటల రాజేందర్ ఎవరు ఎన్ని కుట్రలు చేసిన హుజురాబాద్ నియోజకవర్గంలో తనకు ఉన్న ప్రజాబలాన్ని ఎవరు అడ్డుకోలేరని, దానికి నిలువెత్తు దర్పణం కమలాపూర్ మండలంలో నిన్నగాక మొన్న జరిగిన స్థానిక ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రామదేవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, మందెన సుమలత, సర్పంచ్ అభ్యర్థులు గట్టు హేమలత వీరన్న, కాసర్ల రాములు, గొరిగంటి శ్రీదర్, మహ్మద్ సోని, కవిడ కుమారస్వామి, రావుల సంపత్, కర్లపల్లి శ్రీనివాస్, కొడిగూటి ప్రవీణ్, నాయకులు నాయినేని తిరుపతి రావు, కొమ్ము అశోక్, పోడేటి అనిల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మేడిపల్లి శివారులో పెద్దపులి సంచారం

**- సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా అటవీ శాఖ అధికారి సిహెచ్.శివయ్య**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండంలోని సింగరేణి సంస్థకు చెందిన మూసివేసిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లోకి శనివారం రాత్రి పెద్దపులి ప్రవేశించినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా లోని కవాల్ టైగర్ రిజర్వ్ పులుల సంరక్షణ కేంద్రం నుంచి బయటికి వచ్చిన ఒక పెద్దపులి నిన్న మొన్నటి వరకు శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు గనుల సమీపంలో సంచరించిన విషయం తెలిసిందే. అయితే శనివారం రాత్రి శ్రీరాంపూర్ ఏరియా నుండి గోదావరి నది దాటి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ప్రాంతంలోకి పెద్దపులి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. లింగాపూర్ గ్రామ స్మశాన వాటిక సమీపంలో పెద్దపులి అడుగులను అధికారులు గుర్తించారు. అయితే ఈ అడుగులు మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోకి వచ్చినట్లు గుర్తించిన అధికారులు ఆ తదుపరి ఎటు వెళ్లింది



అనేదానిపై స్పష్టత లేదు. గతంలో కూడా 2022 సంవత్సరంలో పెద్దపులి రామగుండం ప్రాంతంలో సంచరించి ఒక్క రోజులోనే ధర్మారం, జిల్లా శివారు ప్రాంతాల నుండి మంథని, అడవి శ్రీరాంపూర్ మీదుగా భూపాలపల్లి జిల్లాలోకి వెళ్లినట్లు అప్పుడు అధికారులు గుర్తించారు. రామగుండంలో పెద్దపులి సంచారం విషయమై పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి సిహెచ్.శివయ్యను వివరణ కోరగా పెద్దపులి మేడిపల్లి గ్రామ శివారు ప్రాంతంలోకి వచ్చింది అనేది వాస్తవమేనని, కానీ అది ఎటు వెళ్ళింది అనే దానిపై స్పష్టత లేదని, ట్రాకింగ్ చేస్తున్నట్లు చెప్పారు. లింగాపూర్ గ్రామ శివారులో పగ్‌మార్క్స్ పులి పాదాల గుర్తులు, వాటి పరిమాణం, లోతును బట్టి పెద్దపులి వచ్చినట్లు గుర్తించినట్లు చెప్పారు. లింగాపూర్, మేడిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఒంటరిగా ఎట్టి పరిస్థితుల్లో బయటకు వెళ్లకూడదని, ఉదయం సమయాల్లో పొలం పనులకు వెళ్లేవారు గుంపులుగా వెళ్లాలని సూచించారు. పెద్దపులికి హాని కలిగించే చర్యలు ఎవరైనా చేస్తే చట్టపరిధిలో శిక్షార్హులని అటవీ శాఖ అధికారి శివయ్య హెచ్చరించారు. పెద్దపులి ఎటు వెళ్ళింది అనే దానిపై రేపు స్పష్టత వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# ప్రశాంత వాతావరణంలో రెండో విడత పోలింగ్

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ పంచాయతీ పరిధిలోని జోగయ్య పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామకృష్ణ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గన్నేరువరం మండలం గుండ్లపల్లి లోని శ్రీ రామకృష్ణ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయా కేంద్రాల్లో అప్పటివరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని




ఆదేశించారు. క్యూలైన్లు పోలింగ్ కేంద్రాలలోనికి కాకుండా, కేంద్రం బయటే ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి బి.ఎల్.ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తపరచాలని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.





# ప్రశాంతంగా రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**(మొదటి పేజి తరువాయి)**

సరిపడా బలగాలను కేటాయించామని సీపీ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.?గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 05 మండలాల పరిధిలో 163 సెక్షన్ (భారతీయ నాగరిక సురక్ష సంహిత) అమలులో ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం, ఐదు (05) కంటే ఎక్కువ గుమిగూడుట నిషేధం అని తెలిపారు.అంతేకాకుండా, గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుట పూర్తిగా నిషేధం అని తెలిపారు.ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించారు.తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని సీపీ గౌష్ ఆలం తెలిపారు.



# కరాటే ఛాంపియన్లకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పథకాలు సాధించిన హుజురాబాద్ గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కు చెందిన కరాటే విద్యార్థిని, విద్యార్థులకు ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరాటే మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే జలీల్, పలువురు ఘనంగా సన్మానించారు. కరాటే లో జలీల్ ఆధ్వర్యంలో అనేక బహుమతులను రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని హుజురాబాద్ పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, రిటైర్ పిడి సొల్లు సారయ్య, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలీద్ హుస్సేన్, బిసి నాయకులు ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, రిటైర్ ఎంఈఓ జమదగ్ని, తులసి లక్ష్మణామూర్తి, మేకల మల్లేష్, మధు, గోస్కుల నాగమణి, ఎండి. నవాబ్, ఎండి. సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లాలో నిర్వహించిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు గ్రామాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ మూడవ విడత పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు ,బాణసంచా కాల్చడం, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.

# ఓటమి చెందిన అభ్యర్థులను ప్రమర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**




మండలం పైడిమడుగు, కల్లూర్, ఐలాపూర్ గ్రామాలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎదుర్కొన్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను వారి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,రాజకీయాలలో గెలుపోటములు సహజమని, ఓటమితో అధైర్యపడాల్సిన అవసరం లేదని హితవు పలికారు. పార్టీ ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని భరోసా ఇస్తూ, ప్రజల కోసం నిరంతరం సేవ చేయడమే మన లక్ష్యమని పేర్కొని అభ్యర్థుల మనోధైర్యాన్ని మరింత పెంచారు.

# ఉత్కంఠ రేపుతున్న పంచాయితీ ఎలక్షన్ల వార్..!!

## - ఏళ్ళ బాల్ రెడ్డి,రమేష్ రెడ్డి, మట్ట వెంకటేశ్వర రెడ్డి,కొండ శ్రీనివాస్ మధ్య వార్

## - హెూరాహెూరీ పోరు - ఎవరిని విజయం వివరించేనో?

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ నెలకొంది.ఎన్నికల ప్రచారం హెూరహెూరీగా సాగుతోంది. ముస్తాబాద్ మండల మేజర్ గ్రామపంచాయతీలో జెండా ఎగుంవేయాలని అధికార కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, స్వతంత్ర అభ్యర్థులు భావిస్తున్నారు. ఇక్కడ 7 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారు.కాంగ్రెస్ తరపున బరిలో ఏళ్ళ బాల్రెడ్డి,బిఆర్ఎస్ నుండి గుర్రాల రమేష్ రెడ్డి,బిజేపీ నుండి మట్ట వెంకటేశ్వర రెడ్డి,స్వతంత్ర అభ్యర్థి కొండ శ్రీనివాస్ బరిలో నిలిచారు.మరి కొంతమంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధాన పోటీ వీరి మధ్య ఉన్నట్టు తెలుస్తోంది.సర్పంచ్ తో పాటు వార్డు సభ్యుల ఎన్నికను అధికార, ప్రతిపక్ష పార్టీలు సీరియస్గా తీసుకున్నాయి. ఈ నెల 17న పోలింగ్ జరగనుంది.అభ్యర్థులు పెద్ద ఎత్తున ప్రతినిత్యం ప్రచారని ఉధృతంగా నిర్వహిస్తు,జోరుగా సమీకరణలు సాగిస్తున్నారు.పోలింగ్కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయమై మండలంలో ఉత్కంఠ నెలకొంది.అన్ని పార్టీలకు గెలుపు ఇక్కడ ముఖ్యమైనదిగా మారింది.






# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి - గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్

**సూర్య గంభీరావుపేట**

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు.ఆదివారం పంచాయతీ ఎన్నికల సందర్భంగా మాట్లాడారు. ఈనెల 15 సాయంత్రం 5 నుండి 17 సాయంత్రం 5వరకు మండలంలో వేరే గ్రామాలకు చెందిన వారు ఉండకూడదని, ఎవరైనా కొత్త వ్యక్తులు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నేటి సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఎలాంటి ప్రచారం చేయకూడదని గుంపులు గుంపులుగా తిరగకూడదన్నారు. ముగ్గురు లేదా నలుగురు కంటే ఎక్కువ కలిసి ప్రచారం చేయకూడదని నిబంధనలు



ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని, ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎక్కువమంది ఉండకుండా చర్యలు తీసుకున్నామని, ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ కండక్ట్ అమలులో ఉందని, ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు సభలు బైక్ ర్యాలీలు డీజేలు వంటి కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు.

# త్వరలో రాజీవ్ చౌక్ సుందరీకరణ పనులు

## - రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు

**సూర్య కరీంనగర్**



నగరం నడిబొడ్డున టవర్ సర్కిల్ దగ్గరి ప్రధాన కూడలి గతంలో అల్ఫాచౌరస్తాగా పిలువబడుతుండేది. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన తరువాత రాజీవ్ చౌక్ గా మారింది.గత ప్రభుత్వంలో నగరంలో జరిగిన స్మార్ట్ సిటీ పనులలో రాజీవ్ చౌక్ ను సుందరీకరణ చేయకుండా వదిలిపెట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్నటి వరకు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు కు సుడా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు.అందులో భాగంగా ఆదివారం మున్సిపల్ అధికారులు పాత రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించడం జరిగింది.

# తృటిలో తప్పిన ప్రమాదం

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని పాత టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలోని 21వ వార్డులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం ట్రాన్స్ ఫార్మర్ వద్ద గల విద్యుత్ తీగలపై కోతులు ఆడుతుండగా ఒక్కసారిగా మిరు గులు వచ్చాయి, అవి పక్కనే ఉన్న చెత్తలో పడగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను చూసిన పరిసర ప్రాంత యువకులు నీటితో వాటిని ఆర్పి వేశారు. మంటలను ఆర్పకపోయినట్లయితే పక్కనే ఉన్న ఇల్లు కాలిపోయేదని, స్పందించిన నలబాల వేణుగోపాల్, సాగర్లను కాలనీవాసులు అభినందించారు.

# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలింపియాడ్-2025కు అపూర్వ స్పందన

**సూర్య కరీంనగర్**




అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్-2025 (AMOT) కు తెలంగాణ వ్యాప్తంగా అపూర్వ స్పందన లభించింది. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రారంభోత్సవానికి సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మాట్లాడారు.గణితం ద్వారా విద్యార్థుల్లో మేధస్సు, విశ్లేషణాత్మక ఆలోచన పెరుగుతుందని పేర్కొన్నారు.



3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తెలంగాణ వ్యాప్తంగా 18,450 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ఈ నెల 22న కరీంనగర్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ సెంటర్ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు.సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు.పరిశీలనలో డీపీఓ షరీఫుద్దీన్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలింగ్ శాతం 84.41

## - మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల పోలింగ్ 84.41 శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.

**-మండలాల వారిగా ఓటర్లు... నమోదు అయిన పోలింగ్ శాతం...**

ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మర్తనపేటలో మాజీ సర్పంచ్ గొట్టే రామచంద్రం తల్లి లక్ష్మి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంశీ, సర్పంచ్ దీప, ఉప సర్పంచ్ పునీత్ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ గడ్డం గణేష్

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలంలోని తంగళ్ళపల్లి, సారంపల్లి, మండేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీపీఓ శ్రీనివాసాచారి, తహసీల్దార్ జయంత్. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండవ విడత పోలింగ్ శాతం 78.34

## - మొత్తం 2,08,168 ఓట్లలో పోలైన ఓట్లు 1,63,074



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత ఎన్నికల పోలింగ్ 78.34 శాతం నమోదు అయింది. బీర్పూర్, జగిత్యాల, జగిత్యాల రూరల్, కొడిమ్యాల, మల్యాల, రాయికల్, సారంగాపూర్ మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. 7 మండలాల్లో కలిపి మొత్తం ఓట్లు 2,08,168 ఉండగా పోల్ 1,63,074 అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.34 శాతం పోలింగ్ నమోదు అయింది.

**- మండలాల వారిగా ఓటర్లు...**

**- నమోదు అయిన పోలింగ్ శాతం...**

బీర్పూర్ మండలంలో మొత్తం ఓటర్లు 17,491 మంది ఉండగా, 14,037 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.25 శాతం నమోదు అయింది.జగిత్యాల అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 9,727 మంది ఉండగా, 7,904 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.26 శాతం నమోదు అయింది. జగిత్యాల రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 45,021 మంది ఉండగా, 34,976 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.69 శాతం నమోదు అయింది.కొడిమ్యాల మండలంలో మొత్తం ఓటర్లు 37,977 మంది ఉండగా, 29,787 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.43 శాతం నమోదు అయింది.మల్యాల మండలంలో మొత్తం ఓటర్లు 40,307 మంది ఉండగా, 31,060 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.06 శాతం నమోదు అయింది.రాయికల్ మండలంలో మొత్తం ఓటర్లు 37,959 మంది ఉండగా, 30,031 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.11 శాతం నమోదు అయింది.సారంగాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 19,686 మంది ఉండగా, 15,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.61 శాతం నమోదు అయింది.

# హరినామ స్మరణతో మారుమోగిన అయ్యప్ప ఆలయం

## - భక్తితో అయ్యప్ప మహా పడిపూజ - భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్ప దీక్ష పరులు

## - నారికేళం, దర్మదడం స్వీకరించిన కూన గోవర్ధన్

**సూర్య మెట్‌పల్లి**

హరినామ స్మరణతో అయ్యప్ప భక్తి పాటలతో అయ్యప్ప ఆలయం మారు మోగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ 18వ సారి మాలదారణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆలయంలో మహ పడిపూజ నిర్వహించగా అర్చకులు నారంబట్ల హరిప్రసాద్ శర్మ, జింహంగారి విధుమౌళి శర్మ ,నారంబట్ల భరద్వాజ శర్మల కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామి వారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. కూన గోవర్ధన్ 18 వ దీక్ష సందర్భంగా ముద్ర వాడి(దర్మదడం),కోబ్బరి చెట్టును స్వీకరించారు. పూజా కార్యక్రమం అనంతరం గురు సన్మానం జరిగింది.పూజ కార్యక్రమలలో ఆలయ వ్యవస్థాపకులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు, టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు, కాంగ్రెస్ నాయకులు కోమిరెడ్డి విజయ్ అజాద్, మాజీ సర్పంచ్ పూదరి నర్సగౌడ్,మాజీ ఉప సర్పంచ్ జెట్టి లింగం, ఆలయ కార్యనిర్వహణ కమిటీ అధ్యక్షుడు గంగుల వివేక్, గురుస్వామి మంత్రి అంజయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు దోమ్మటి ప్రవీణ్, ఆలయ కమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, బాసెట్టి హరీష్, బండారి మారుతి, ఉజగిరి శ్రీనివాస్, ఎలిగేటీ రమేష్, అవుట్ల లక్ష్మణ్,ఓడ్యాటీ శ్రీహరి, చింతకింది నంద గోపాల్,పుప్పాల చిన్న అంజయ్య,ఓడ్యాటీ నారయణ, సౌడల సంజీవ్, జిందం శ్రీనివాస్, అరె రమేష్ యాదగిరి,భక్తులు పాల్గొన్నారు.





# సర్పంచిగా అవకాశం ఇవ్వండి- గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## - ఏడు మోటలపల్లిను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## - బ్యాట్ గుర్తు వైపు ఆకర్షితులవుతున్న ఓటర్లు - సర్పంచ్ అభ్యర్థి మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి

**సూర్య పెగడపల్లి**

గ్రామసర్పంచిగా అవకాశం ఇవ్వండి సేవకురాలిగా పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మండలంలోని ఏడు మోటల పల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థి మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీవాణి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ, హనుమాన్ దేవాలయ నిర్మాణం, వాడవాడకు సిసి రోడ్లు వీధిలైట్లు, అంగన్వాడి భవనాల నిర్మాణం, స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం, బస్ షెల్టర్, కమ్యూనిటీ హాల్, ఇల్లు లేని వారికి ఇండ్ల నిర్మాణాన్ని కృషి చేస్తామని, గ్రామంలో నిరంతర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని యువకులు, మహిళలు, వృద్ధులు కుల సంఘాల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని, గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచి అభ్యర్థి శ్రీవాణి సుధాకర్ రెడ్డి కోరారు.




## రెండో విడత ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా తన స్వంత గ్రామం అంతర్గం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆదివారం జగిత్యాల జిల్లాలో జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా. సంజయ్ కుమార్ రాధికలు తమ సొంత గ్రామమైన అంతర్గంలో సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేశారు.

## జాతీయ చిత్ర కళా ప్రదర్శనలో జగిత్యాల వాసి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆదివారం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి చిత్ర కళా ప్రదర్శనలో జగిత్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, చిత్రకారుడు బోగ అశోక్ పాల్గొని అతను వేసిన సహజ సిద్ధమైన పెయింటింగ్స్‌ను ప్రదర్శించి పలువురి మన్నలను పొందారు. ఈ చిత్ర కళా ప్రదర్శనలో పలు రాష్ట్రాలకు చెందిన చిత్రకారులు పాల్గొని వారి పెయింగ్స్‌ను ప్రదర్శించారు. ఇలాంటి ఎగ్జిబిషన్‌లు యువ చిత్రకారులకు ఎంతో దోహద పడతాయని అశోక్ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగులకు పోలీసుల సహాయం

**సూర్య జగిత్యాల**



రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటు వేసేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు పోలీసు సిబ్బంది తమ వంతుగా సహాయ సహకారాలు అందించారు. వృద్ధులు ఓటు వేయడానికి రాగా వీల్ చైర్ కూర్చోబెట్టుకొని పోలీస్ సిబ్బంది సహాయ సహకారాల పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లా పరిధిలో ప్రశాంతంగా రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికలు జరిగిన జాబితా పూర్, లక్ష్మీ పూర్, పొలస గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును విని యోగించుకున్నారన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

## సర్పంచ్‌లకు మున్నూరు కాపుల సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు సర్పంచ్ లను జిల్లా మున్నూరు కాపు కార్య వర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. మండలం లోని మేడిపల్లి గ్రామ సర్పంచ్ కడారి రాజేష్, బండలింగాపూర్ సర్పంచ్ కడగందుల సంజీవి లను మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కోలా రాజేందర్, దోమకొండ రమేష్, లైసెట్టి శంకర్, ఆకుల శ్రీనివాస్, బుల్ శెట్టి అశోక్ పాల్గొన్నారు.





### పంచాయితీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను

# క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

### - 84.15 శాతం పోలింగ్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంతంగా జరిగిందని, జిల్లాలో రెండవ విడత 84.15 శాతం పోలింగ్ నమోదైందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాలకుర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ కుక్కల గూడూరు, జడ్పీహెచ్ఎస్ ఈసాల తక్కలపల్లి, జెడ్పిహెచ్ఎస్ పాలకుర్తి, జడ్పిహెచ్ఎస్ బసంత్ నగర్ లోనిపోలింగ్ కేంద్రాలను, అంతర్గాం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ఆన్లైన్ ప్రక్రియ ను



కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న 4 మండలాల పరిధిలో 84.15శాతం వరకు పోలింగ్ నమోదైందని, 94 వేల 807 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని తెలిపారు. రిసెప్షన్ కౌంటర్లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలకు సూచించారు. ఎన్నికల రిపోర్టింగ్ సకాలంలో అందించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎన్నికలో ప్రతి అంశం పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య, తాహసిల్దార్లు శ్రీనివాస్, సునీత, ఎంపీడీవోలు ప్రవీణ్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఆర్టిజన్స్ అందరిని పర్మినెంట్ చేయాలి

### - యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్టిజన్స్ అందరిని పర్మినెంట్ చేసి, విద్యుత్ రంగాన్ని ప్రైవేటు చేసి విద్యుత్ ఉద్యోగుల హక్కులను హరించే 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు అన్నారు. ఆదివారం రామగిరి మండలం లోని సాయిరాం గార్డెన్ లో సిఐటియు పెద్దపల్లి సర్కిల్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వాగు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఆర్టిజన్స్ అందరిని పర్మినెంట్ చేయాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటు చేసి విద్యుత్ ఉద్యోగుల హక్కులను హరించే 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలవాల స్వామి మాట్లాడుతూ పెద్దపల్లి సర్కిల్లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సబ్ స్టేషన్లో మెయింటెనెన్స్ పనులు కూడా ఆపరేటర్స్తో చేయించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఈ విధమైన పద్ధతి రాష్ట్రంలో ఎక్కడా లేదని జిల్లా అధికార యంత్రాంగం ఇలాంటి తప్పుడు పద్ధతులు మానుకోవాలని, లేదంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ సిఐటియు జాతీయ మహాసభలు ఈ నెల 31వ తేదీ నుండి 2026 జనవరి 04వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని, ఇందులో కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ను అడ్డుకోవడం శ్రమ శక్తి నీతి 2025ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో స్వతంత్ర ఐక్య కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. నిరంతరం కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పోరాడుతున్న సిఐటియు అఖిలభారత మహా సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, యూనియన్ పెద్దపల్లి సర్కిల్ ప్రధాన కార్యదర్శి నరసయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మట్ట రాజు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జనవరిలో పాఠ్య పఠన పోటీలు

### - ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పాఠశాల పిల్లలకు వచ్చే జనవరిలో పాఠ్య పఠన(లెసన్స్ రీడింగ్)పోటీలు నిర్వహిస్తామని ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గౌరవ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ 'రీడింగ్ కాంపెయిన్' నిర్వహించాలని సూచించారన్నారు. ఈ నేపథ్యంలో ఈర్ల సమ్మయ్య ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక చొరవ తీసుకొని పిల్లల చేత తెలుగు, ఇంగ్లీష్, ఈవీఎస్ల పాఠ్య పఠనం(లెసన్స్ రీడింగ్) చేయిస్తున్నామన్నారు. పగలంతా పాఠ్య బోధన చేస్తూ, సాయంత్రం 3.30 నుంచి 5.30 గంటల వరకు పిల్లల చేత పాఠ్యాంశాలను చదివిస్తున్నామని, వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ఒక టీచర్ని ఏర్పాటు చేసి, పాఠశాలలో వివిధ సబ్జెక్టుల పాఠాలను పిల్లల చేత చదివిస్తున్నామన్నారు. పాఠశాలలో పిల్లలు ఏడున్నర గంటలు మాత్రమే ఉంటారని, మిగతా సమయమంతా వారు ఇంటి వద్దనే ఉంటారని ఆయన తెలిపారు. ఈ సమయంలో పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా పిల్లలు నిర్దేశించిన సబ్జెక్టుల్లో పూర్తయిన పాఠాలను అనర్గళంగా, వేగంగా, స్పష్టంగా, తప్పులు లేకుండా చదివేలా ఇంటి వద్ద తల్లిదండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలు చక్కగా చదివేలాగున వారిని ప్రోత్సహించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. పాఠ్యపుస్తకాలతోపాటు, ఇతర కథల పుస్తకాలను సరైన ఉచ్చరణతో, అనర్గళంగా, తప్పులు లేకుండా ఎంతమంది చదివినా వారందరికీ కూడా వచ్చే గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఈ పాఠ్య పఠనం పోటీలను జనవరి మొదటి వారంలో నిర్వహిస్తామన్నారు. తల్లిదండ్రులు, ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలు, పిల్లల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని ఈర్ల సమ్మయ్య తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న సింగరేణి ఈడి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికల రెండో విడతలో భాగంగా మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని తన స్వగ్రామమైన సీతంపేట గ్రామంలో సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ & ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) బదావత్ వెంకన్న జాదవ్(ఐఆర్టిఎస్) కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు.




## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

### - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆదివారం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మోట్లపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యే విజయ రమణారావు స్వగ్రామంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గాన్ని శాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల మనోహర్ రావు, ఉప సర్పంచ్ బొమ్మల సుమలత సదయ్య, వార్డు సభ్యులు దొమ్మటి శంకరమ్మ, రాందేని రాందేని రాజేశం, బెజ్జాల మానస, దొమ్మటి పోషాలు, గాదర్ల శారద, పోగుల రమేష్, అనుముల రమేష్, కాంగ్రెస్ నాయకులు దోమ్మటి రవి, గాదర్ల శ్రీనివాస్, శ్రీపతి సంపత్, సంగని తిరుపతి, గాదర్ల వెంకటేష్, ఎండి ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### - గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**




సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు సూచించారు. తెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్, బ్యాంకు వివరాలు అడిగే సందేశాలను విశ్వసించవద్దని ఆయన హెచ్చ రించారు. ఏదైనా సైబర్ సంబంధిత అనుమానం వచ్చిన వెంటనే 1930 హెల్ప్ లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారా మాత్రమే సైబర్ మోసాలను తగ్గించవచ్చని సీఐ ప్రసాద్ రావు తెలిపారు.

## బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

జనరల్ స్థానాల్లో నిలుచున్నా బీసీ అభ్యర్థులను బీసీలు ఓటును వజ్రాయుధంలా చేసుకొని బీసీలకే వేసుకోని గెలిపించుకోవాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ పిలుపునిచ్చారు. మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో 46 జనరల్ స్థానాల్లో 38 మంది బీసీ అభ్యర్థులు గెలిచి ప్రభంజనం సృష్టించారని తెలిపారు. జనరల్ స్థానాల్లో బీసీలు ఎక్కువ మంది గెలిచినా జిల్లాలో పెద్దపల్లి మొదటి స్థానంలో ఉండగా, గద్వాల్ జిల్లా రెండో స్థానంలో ఉందని తెలిపారు. అత్యధిక స్థానంలో బీసీలను గెలిపించి పెద్దపల్లి గడ్డ ఉద్యమాల అడ్డాగా నిలిచిందన్నారు. బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకోవాలనే నినాదంతో బీసీలందరు ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. జనరల్ అంటే అగ్రకులాలవే అనే భ్రమలో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో సైతం బీసీ అభ్యర్థులు గెలిచేలా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జనరల్ స్థానాల్లో నిలబడ్డ బీసీలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడి, తద్వారా బహుజన రాజ్యాధికారానికి బాటలు వేయాలని కొండి సతీష్ పేర్కొన్నారు.


## సర్పంచ్‌గా పల్లె ప్రతిమపివీరావు గెలుపు...

### - 101 కొబ్బరికాయలు మొక్కు చెల్లింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ గా పల్లె ప్రతిమ-పివిరావు విజయం సాధించిన సందర్భంగా జూలపల్లి లోని పర్వతాల మల్లికార్జున స్వామి గుడిలో నాయకులు సందేవేణ కుమార్, కేశవెన మల్లేష్, పబ్బ వెంకటేష్ 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.







# తిమ్మాపూర్ మండలంలో సర్పంచులు వీరే..




**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు విజయ దంకా మోగించారు. మంగళవారం రాత్రి వరకు సమాచారం అందిన మేరకు సర్పంచులుగా గెలిచిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి ఫలితం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ప్రకటించారు. తిమ్మాపూర్ సర్పంచ్‌గా గంకిడి లక్ష్మారెడ్డి (కాంగ్రెస్) లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ గా నీలం చంద్ర రెడ్డి (కాంగ్రెస్) గొల్లపల్లి సర్పంచ్‌గా మల్లెత్తుల స్వరూప తిరుపతి (కాంగ్రెస్) జూగుండ్ల సర్పంచ్ గా పురం శ్వేత నర్సింగాపూర్ సర్పంచ్‌గా పేరుక రవి (కాంగ్రెస్) రామ్ హనుమాన్ నగర్ సర్పంచ్‌గా పిస్క సౌజన్య (బీజేపీ) నల్లగొండ సర్పంచ్‌గా జింక మారుతి, రామకృష్ణ కాలనీ సర్పంచ్‌గా గుజ్జుల శ్వేత, మహాత్మనగర్ సర్పంచ్‌గా పొన్నాల సంపత్, వచ్చునూరు సర్పంచ్‌కు బిళ్ళ సంతోష్ (కాంగ్రెస్), మల్లాపూర్ సర్పంచ్‌గా మామిడి మమత ఇందిరానగర్ సర్పంచ్ గా అవుదుర్తి రామ్‌కిషన్ (బీఆర్ఎస్) రేణికుంట సర్పంచ్‌గా ఎలుక ఆంజనేయులు (బీఆర్ఎస్) మన్నెంపెల్లి సర్పంచిగా పొన్నం సునీత అనిల్ గౌడ్ (బీఆర్ఎస్) మక్తపల్లి సర్పంచ్ గా గాండ్ల శ్రీనివాస్, పోరండ్ల సర్పంచ్ గా అసోద శ్రీనివాస్, బాలయ్య పల్లి సర్పంచ్ గా శ్రీనివాస్ విజయం సాధించారు.









# రంగాపూర్‌లో కుంట అరుణకు ప్రజాదరణ

## - అన్ని వర్గాల మద్దతు తో సర్పంచ్‌గా గెలుస్తా

**సూర్య, హుజూరాబాద్ రూరల్**

గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల సహకారంతో అండదండలతో రంగాపూర్ సర్పంచిగా పోటీ చేస్తున్న కుంట అరుణ తిరుపతి రెడ్డిలకు ప్రజాదరణ పెరిగింది. రంగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం తాను పెద్దమనుషుల యువకుల సహాయ సహకారాలు తీసుకొని ఆలోచనలను పంచుకొని కృషి చేస్తానంటూ ఇంటింటికి వెళ్లి కుంట అరుణ తిరుపతి రెడ్డి ప్రచారం చేస్తుండడంతో ప్రజలు ఆమె వైపు ఆకర్షితులవుతున్నారు. అరుణ భర్త గతంలో రాజకీయ అనుభవం ఉండడంతో అందరినీ కలుపుకొని పోయే తత్వం ఉండడంతో కుంట అరుణ గుర్తు ఉంగరం తాము గుర్తుంచుకుంటామని ప్రజలు అంటున్నారు. పదవి ఉన్నా, లేకపోయినా



ప్రజలకు అందుబాటులో ఉంటున్న కుంట అరుణబితిరుపతి రెడ్డిల పట్ల ప్రజలు సానుభూతితో ఉండడం వల్ల గెలుపు సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని పోయి అందరి సూచనలు సలహాలతో ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా కృషి చేస్తానని ఆమె ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామంలో ఇంకా మిగిలిపోయిన పనులను ప్రాధాన్యత ప్రకారం ప్రభుత్వ నిధులు మంజూరయ్యేలా అధికారులతో ప్రభుత్వ పెద్దలతో సమన్వయపరచుకొని ప్రయత్నం చేస్తానని, ఎమ్మెల్యే నిధుల నుండి సైతం గ్రామానికి అభివృద్ధి కోసం కేటాయింపులు జరిపేలా కృషి చేస్తానని కుంట అరుణ తిరుపతి రెడ్డిలు ప్రజలకు వివరిస్తున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని తరువాత ప్రజలందరి సంక్షేమం కోసం బాగు కోసం కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చేయడంలో తాను ముందు ఉంటానని ఓటర్లకు వివరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కుంట అరుణ తిరుపతి రెడ్డిలు చేస్తున్న ప్రచారం గ్రామంలో ఆమె గెలుపుకు బాటలు వేస్తుందని పలువురు అంటున్నారు

# తంగళ్ళపల్లి మండల గెలుపొందిన సర్పంచులు

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా,32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47 పోలింగ్ శాతం గా నమోదు అయింది. మండలంలో 30 గ్రామ పంచాయతీలుగాను 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 27 గ్రామాలకు పోలింగ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సారంపల్లి,తంగళ్ళపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఏకగ్రీవ గ్రామాల సర్పంచులు గండి లచ్చపేట జంగిటి అంజయ్య, వేణుగోపాల్ పూర్ రమాదేవి మల్లారావు,బాల మల్లు పల్లె సర్పంచ్ గా యాద ఎల్లయ్య,ఇందిరా నగర్ సర్పంచ్ గా చిట్యాల దేవేంద్ర వెంకన్న, బద్దెన పల్లి సర్పంచ్ గా సిలివేరి లావణ్య చిరంజీవి,పద్మ నగర్ సర్పంచ్ గా మోర నిర్మల,టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గా గడ్డం రచన మధుకర్, బస్వాపూర్ సర్పంచ్‌గా పూర్మాని శేఖర్ రెడ్డి, రామన్న పల్లె సర్పంచ్ గా ఆత్మకూరు అనిల్, సారంపల్లి సర్పంచ్ గా గుగ్గిళ్ళ లావణ్య నరసయ్య, నేరెళ్ల సర్పంచ్ గా పొన్నం లచ్చయ్య,జిల్లెల్ల గ్రామ సర్పంచ్ గా దుబ్బాక రజిత రమేష్,అంకుశపూర్ సర్పంచ్ గా అంచె శ్రీనివాస్ రెడ్డి,మండేపల్లి సర్పంచ్ గా గదగోని సాగర్,దేశాయ్ పల్లె సర్పంచ్ గా కంకణాల రజిత రమేష్,అంకిరెడ్డిపల్లి సర్పంచ్ గా రాగుల రాజి రెడ్డి,పద్మనగర్ సర్పంచ్ గా మోర నిర్మల, గోపాల్ రావు పల్లె సర్పంచ్ గా గుండు ప్రేమ్, నర్సింహులపల్లి సర్పంచ్ గా చెక్కపల్లి శరణ్య లింగారెడ్డి,చీర్లవంచ సర్పంచ్ గా వేల్పుల రేణుక రాజు,రామచంద్రాపూర్ సర్పంచిగా గధం శ్రీనివాస్, లక్ష్మీపూర్ సర్పంచ్ గా నాయిని సాయి కృష్ణ, చిన్న లింగాపూర్ గ్రామ సర్పంచ్ శ్యాగ విజయ దేవేందర్, తంగళ్ళపల్లి సర్పంచ్ గా మోర లక్ష్మీరాజం, ఓబులాపూర్ సర్పంచ్ గా కొమ్మట పరుశ రాములు,రాళ్లపేట సర్పంచ్ గా బాలసాని పరశు రాములు,కస్బే కట్కూర్ సర్పంచ్ గా మార్వాడీ స్వాతి అంజి,చింతలఠాణ సర్పంచ్ గా గుర్రం అనసూర్య,పాపయ్య పల్లె సర్పంచ్ గా చెన్నవేని పర్శరాములు,మల్లాపూర్ సర్పంచిగా వెన్నమనేని లావణ్య రమణారావు లు ఘనవిజయం సాధించారు.

సూర్య



# సేవే నా లక్ష్యం – ఫుట్‌బాల్‌కు ఓటేసి గెలిపించండి...!!

**- గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా... - ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతా....హామీ...**

**- సర్పంచ్ అభ్యర్థి మహాకళ ఉమ-శ్యామ్ సుందర్ రెడ్డి**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహాకళ ఉమ శ్యామ్ సుందర్ రెడ్డి... తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలను కోరారు. తన గుర్తు అయిన ఫుట్‌బాల్ కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మహాకళ ఉమ–శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ....తాను రాజకీయాల్లోకి కేవలం ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. గతంలో కూడా గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు అందించానని గుర్తు చేశారు. మళ్లీ ప్రజలకు సేవ చేయడానికే పోటీకి దిగానని, కాబట్టి తమ అమూల్యమైన ఓటును వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు.

**- గ్రామీణ సమస్యలు నాకు తెలుసు...**

20 ఏళ్లుగా ప్రజలతో కలిసి పనిచేస్తున్నా తాను






రైతుగా గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు, కష్టాలు తనకు పూర్తిగా తెలుసునని తెలిపారు. గత 20 ఏళ్లుగా ప్రజలతో కలిసి పనిచేస్తూ, వారి ఆదరాభిమానాలను పొందానని అన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతో, వారి సహకారంతో సర్పంచ్ గా గెలిస్తే...తాను గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**- అభివృద్ధి హామీలు...**

మొదటగా డ్రైనేజీలు, అంతర్గత రోడ్ల నిర్మాణం, పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, గ్రామంలో వైద్య శిబిరాల ఏర్పాటు, గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, మన కనపర్తి గ్రామాన్ని మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కేవలం రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే తాను పోటీకి దిగానని ఆయన స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే గ్రామ ప్రజలు తనకు సంపూర్ణ సహకారం అందించి, మంచి మెజారిటీతో గెలిపించాలని వారు మరోసారి కోరారు.

# సర్పంచ్ అభ్యర్థి రమ-భూమయ్యలను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**

సర్పంచ్ అభ్యర్థి అయిన మడికొండ రమ – భూమయ్య లను అత్యధిక మెజారిటీతో గెలిపించండని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వీణవంక మండలం ఎలబాక గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడికొండ రమ భూమయ్య ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి మడికొండ రమా భూమయ్యను అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించడంతో పాటు గ్రామాభివృద్ధికి తాను పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న రమ భూమయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తిరెడ్డి కాంతారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వానమాల సాధవ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి నిధులు వరదలా వస్తాయి

**- ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్నారు**

**- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రచారం**

**- మంగళ హారతులతో- గ్రామ,గ్రామాన ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు**


**- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించండి.**

**- ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి ఉన్నప్పుడు గ్రామాల్లో ఉన్న పనులు ఎందుకు పూర్తి చేయలేదు?**

**- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తాం**

**సూర్య, ఇల్లందకుంట**

గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కఒక్కటిగా పరిష్కరిస్తూ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందజేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున ఇల్లందకుంట మండల పరిధిలోని మల్లనపల్లి, రాచపల్లి, వంతడుపుల, వాగోడ్డు రామన్నపల్లె, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పు, చప్పుళ్ళతో మంగళహారతులతో బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు



త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రధానంగా పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు వెళ్తున్నామని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేస్తే గ్రామాల అభివృద్ధికి నిధులు వరదలా వస్తాయని, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప ఏం చేయడంలేదని,అధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో ఉన్న సమస్యలను, అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని దీని బట్టి పని చేసే వారు ఎవరో మాయమాటలు చెప్పే వారెవరో అర్థం అవుతుందని అన్నారు. ఓడినా గెలిచినా ప్రజల పట్ల ఉంటామని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మీకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బిఆర్ఎస్ నాయకుడు శంకర్ రెడ్డి మృతి

**సూర్య, హుజూరాబాద్**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిరెడ్డి శంకర్ రెడ్డి(47) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఆయనకు గుండెల్లో నొప్పి రాగా వెంటనే అతడిని ఆ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. శంకర్ రెడ్డి మృతి పట్ల హుజురాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.



# కెపిఎస్ టాలెంట్ ఎంకరేజ్మెంట్ ఎగ్జామ్-2026 ఘనంగా నిర్వహణ

**సూర్య, కరీంనగర్**



కోట పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెపిఎస్ టాలెంట్ ఎంకరేజ్మెంట్ ఎగ్జామ్–2026 రేకుర్తిలోని పాఠశాల కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పరీక్షకు భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ, 3వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష ద్వారా తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు అప్ టు 100% స్కాలర్‌షిప్‌తో పాటు ఉచిత విద్య అందిస్తామని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే కోట పబ్లిక్ స్కూల్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎంపి ఈటల పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పోలంపల్లి సమ్మక్క కుటుంబ సభ్యులను ఆదివారం మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ సందర్శించి పరామర్శించారు. సమ్మక్క మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సమ్మక్క కుమారులైన మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిన్నక్క విజయ లత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదర్శం రెడ్డిలతో మాట్లాడి సంతాపం తెలిపారు. కాగా ఈటల వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం

**- 60ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆత్మీయులు**

**సూర్య, కరీంనగర్**



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ పెన్షనర్లు ఆత్మీయంగా కలుసుకున్నారు. 60ఏళ్ల క్రితం హెచ్‌ఎస్సి చదివిన ఈ వృద్ధ పెన్షనర్లు ఒకే వె దికపై కలుసుకోని తమ అనుభవాలు నెమరువేసుకున్నారు. మానకొండూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలతో 1964–65 సం. హెచ్‌ఎస్సి పూర్తి చేసిన ఈ ఆత్మీయులు 60ఏళ్లకు కలుసుకోని ఒకరినోకరు సన్మానించుకున్నారు. కరీంనగర్ లోని పెన్షనర్ల భవన్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం ఆహ్వాన కమిటీ కన్వీనర్‌లు ఏ. శ్రీధర్రావు, ఆర్.మల్లయ్య, ఎస్.ఆగయ్య, బి.వెంకటనారాయణ, బి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి అంజయ్య, మహేందర్ రెడ్డి, నరేందర్రెను సన్మానించారు.

# మృతుల కుటుంబాలకు ప్రణవ్ పరామర్శ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన కాసం వీరారెడ్డి, పుల్లూరి పోచమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచులు పుల్లూరి కుమార్, మేకల ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గూడెపు కోమల్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి అంబటి రవళి – సురేందర్ రెడ్డి, నాయకులు సారయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి...

## - ఆడెపు సౌందర్యను అధిక మెజార్టీతో గెలిపించాలి....- సంపూర్ణ మద్దతు తెలిపిన ఎమ్మెల్యే

**సూర్య - పెద్దపల్లి రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం వలన గ్రామాల అభివృద్ధి జరుగుతుందని , కాంగ్రెస్ అభ్యర్థి ఆడపు సౌందర్య వెంకటేష్ ను సర్పంచ్ గా అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. మండలం లోని రాఘవాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఆడెపు సౌందర్య వెంకటేష్ ల ఆధ్వర్యంలో దర్గా నుండి గ్రామం లోపలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డీజే పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ, డప్పు చప్పులతో ర్యాలీ చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం కు ఎమ్మెల్యే చింతకుంట విజయరామ నగర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం అనేక అభి వృద్ధి పనులు చేశారని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఆడపు సౌందర్య ను గెలిపిస్తే మరింత అభివృద్ధి పనులు చేస్తారని అన్నారు. ఆరు నెలల్లో దర్గా నుండి ఊళ్లోకి వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణం కోసం రెండున్నర కోట్లతో డబల్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గోదాము నుండి యాదవ కులస్తుల వరకు బైపాస్ రోడ్డు, రైల్వే గేట్ నుండి గోదాం రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం హామీ ఇచ్చారు. అలాగే చెరువు కట్టపై బీటీ రోడ్డు, సైడ్ డ్రెయిన్ నిర్మాణాలు కోసం త్వరలో అధికారులతో పరిశీలించి నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు.

### ఇచ్చిన హామీలు నెరవేరుస్తా..
### లేకుంటే కోటి రూపాయల ఆస్తి
### గ్రామపంచాయతీకి మాటిగేషన్...

**- మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్**

అభివృద్ధి పనులు చేయకపోతే గ్రామపంచాయతీ కి కోటి రూపాయల తన ఆస్తి మాటిగేషన్ చేస్తానని మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని, ఇలా హామీ ఇస్తే ఎన్నికల నుండి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. గత 20 ఏళ్లలో గ్రామంలో ఏమి అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. మాజీ



సర్పంచులు ఎంపీటీసీలు తనపై కక్షతో ఆరోపణలు చేస్తున్నారని, ఎవరినో ముందు పెట్టి మీరు వెనుక ఉండడం కాదు అని ప్రశ్నించారు. పోటీ చేసే సత్తా ఉంటే మీరే పోటీలో నిలవాలని సవాల్ విసిరారు. రాఘవపూర్ కు వచ్చే పోలీస్ స్టేషన్ బసంత్ నగర్ కు, రాఘవపూర్ లో ఉన్న సహకార ఆఫీస్ అప్పన్న పేటకు, ఎలా తరలి వెళ్లాయని ప్రశ్నించారు. తన ఇంటి కోసం గోదాముల నిర్మాణం కు ఎలా అనుమతిచ్చారు. గ్రామస్తులకు లక్క పురుగుల బెడద ఎలా వచ్చిందని అన్నారు. తను కోరిన పనులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ధర్మరాజుపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కృషి

## - అందరి మద్దతుతో చిదురాల జ్యోతి ముందుకు

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

రాజకీయాల కోసమే సర్పంచ్ పదవికి పోటీ చేయడం లేదని గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అందరి సహకారంతో పనిచేయడానికి ముందుకు వచ్చినట్లు ధర్మరాజు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి మహేందర్ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లోకి యువత ముందుకు రావాలనే ఆలోచనతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టుకొని సర్పంచ్ గా విజయం సాధిస్తానని అన్నారు. తన భర్త చిదురాల మహేందర్ తో పాటు గ్రామంలోని అన్ని వర్గాల పెద్ద మనుషుల, యువత సహకారం, ఆలోచనలు తీసుకొని గ్రామం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.



గ్రామంలో అసంపూర్తిగా ఉన్న భీంపల్లి, ధర్మరాజు పల్లి రోడ్డును, జూపాక, ధర్మరాజు పల్లి రోడ్డును ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూరయ్యేలా కృషి చేసి పూర్తి చేస్తానని అన్నారు. గ్రామంలోని మహిళా సంఘ భవనాన్ని పూర్తి చేయడమే కాకుండా, ప్రభుత్వం ప్రకటిస్తున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులైన గ్రామ ప్రజలకు అందరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో తీవ్రంగా ఉన్న కోతుల బెడదను తగ్గించేందుకు కృషి చేస్తానని అన్నారు. ధర్మరాజు పల్లి గ్రామం అభివృద్ధిలో హుజురాబాద్ మండలంలో మొదటి స్థానంలో ఉండే విధంగా అధికారుల, మంత్రుల సహకారం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చిదురాల జ్యోతి గ్రామంలోని అన్ని ప్రాంతాలను పర్యటిస్తూ తన గుర్తు బ్యాట్ కు ఓటేయాలని కోరుతుండ దంతో ఆమెకు మద్దతు ప్రజల నుండి పెరుగు తుంది. అందరి మద్దతుతో సర్పంచ్ గా జ్యోతి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు.

# ప్రజల ఓటు దెబ్బతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

## - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్:**

ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు శాపాలుగా మారాయని ఓటు తో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని గ్రామపం చాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బం



దులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి వసూళ్ళకు పాల్పడుతూ రాష్ట్ర అభివృద్ధిని దయ నీయంగా మార్చిందని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో అభివృద్ధి తిరోగమనం దిశగా మారిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి రైతులకు కనీసం యూరియా బస్తా కూడా అందించకుండా ఇబ్బందులకు గురి చేశాయి అన్నారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ముఖ్యంగా రైతులు రాజు చేసి చూపించాడని అన్నారు. కాంగ్రెస్ అధికార ంలో వచ్చిన తర్వాత రైతులను నడిరోడ్డున నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్‌కు దక్కుతు ందన్నారు. ఒకవైపు రాష్ట్రంలో పాఠశాల చిన్నారులు అస్వస్థులకు గురి అయితే విద్యాశాఖ తన దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి మాత్రం వందల కోట్లు పెట్టి ఆటలు ఆడుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ కు ఓటు ఎందుకు వేశామని, ఇప్పుడు బాధపడు



తున్నారని పూర్తి చేశారు. కేసిఆర్ తెలంగాణ ప్రజలకు ముందుగానే చెప్పాడని, మోసపోతే గోసపడతామని చెప్పింది ఈరోజు అక్షర సత్యమె ందని అన్నారు. మొదటి విడతలో కాంగ్రెస్ కు ప్రజలు తమ ఓటుతో చాలా బాగా బుద్ధి చెప్పారని, రెండో విడతలో కూడా అలాగే బుద్ధి చెబుతారని, రానున్న మూడో విడుదల కూడా ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీకిది తెలుసా....!?

## - ఎన్నికల్లో సిరా చుక్క ప్రాధాన్యత

**సూర్య, హుజురాబాద్**



ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రజల అభిప్రాయాలకు కొలమానాలు. అలాంటి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల సంఘం అనేక రకాల ఏర్పాట్లు చేస్తుంది. వాటిల్లో ఓటరుకు ఓటు వేసే ముందు అధికారులు పెట్టే సిరాచుక్క ఎంతో ప్రాధాన్యమైనది. ఓటు వేసిన ప్రతి వ్యక్తి సిరా చుక్కను చూపిస్తూ తాను ఓటు వేశానని గొప్పగా చెప్పుకుంటారు. ఈ సిరా చుక్క 1962 సంవత్సరం లో జరిగిన ఎన్నికల నుండి ఉపయోగించడం ప్రారంభించారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఇంకును కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ సేల్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ కంపెనీ తయారు చేస్తుంది. ఈ సిరాను సిఎస్ఐఆర్ఎన్ పిఎల్ అభివృద్ధి చేస్తుంది. ఈ సిరా లో ఉండే సిల్వర్ నైట్రేట్ వల్ల ఆ సిరాచుక్క చర్మంపై పడగానే నలుపు రంగు గా మారుతుంది. ఒక్కరోజు వరకు ఇది పోకుండా ఉంటుంది.

# సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి..
# అభివృద్ధి చేసి చూపిస్తా

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దేంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆశీర్వదించాలని. గోపు రాజిరెడ్డి అన్నారు ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకా అందరిని ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు గత పాలనాకు పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు గ్రామ ప్రజలు తన అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని అన్నారు అదేవిధంగా సర్పంచిగా నన్న గెలిపించాలని ప్రజలను కోరారు.

## సారంగాపూర్ సర్పంచ్ గా చేకూట అరుణ శేఖర్

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని సర్పంచ్ గా చెకూట అరుణ శేఖర్ యాదవ్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. తన సమీప ప్రత్యర్థి పై 67 ఓట్లతో విజయం సాధించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నూతనంగా సారంగాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన చేకూట అరుణ శేఖర్ లను పలువురు అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని తనవంతుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చేకూట అరుణ శేఖర్ లు తెలిపారు. తన విజయానికి సహకరిం చిన శ్రేయోభిలాషులకు ఆప్త మిత్రులకు ఓటర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ గా అవకాశం కల్పించండి

**సూర్య ఎలిగేడు**



రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ఎలిగేడు సర్పంచిగా విద్యావంతుడైన తనకు అవకాశం కల్పించాలని కప్పల ప్రవీణ్ గ్రామ ప్రజలను కోరారు.బడుగు బలహీన వర్గాలు, యువత, విద్యార్థులతో అనుబంధం కలిగి అందరి ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. యువతను, విద్యార్థులను సంఘటితం చేసి జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించానని తెలిపారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, విద్యుత్ సమస్యలు, గ్రామాభి వృద్ధి కోసం నిరసనలు, ధర్నాలు చేపట్టామని తెలిపారు. గ్రామఅభివృద్ధికి, ప్రజల కష్ట సుఖాలు పాలుపంచుకుంటారని తెలిపారు. ఎంబీఏ వరకు చదువుకున్న తనను గ్రామ అవసరాలు, పరిస్థితులపై అవగాహన ఉందన్నారు. ప్రజల్లో ఆదరణ బాగా వస్తుంది అన్నారు. ఎలిగేడు సర్పంచిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను.

# కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టీయూసీ నిరంతర పోరాటం

## - సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ 03 :** కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నరసింహా రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం, సింగరేణి సంస్థతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. వారసత్వ ఉద్యోగాల విషయంలో అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని



తెలిపారు. అలాగే నైని బ్లాక్ పనులు ప్రారంభానికి సంబంధించి ఒడిశా ముఖ్యమంత్రితో చర్చించి పనులు ప్రారంభం అయ్యేలా చూడడం జరిగిందన్నారు. కార్మికుల సొంత ఇంటి పథకం కోసం రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్మికుల ఆకాంక్ష నెరవేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. గుర్తింపు సంఘం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి యాజమాన్యం, ప్రభుత్వంతో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. ఐఎన్టీయూసీ యూనియన్ మాత్రమే నిజంగా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతుందని కార్మికులు గమనించాలని కోరారు. అనంతరం ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సెంటినరీకాలనీ నుంచి గోదావరిఖని వరకు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరయ్యాయని, అలాగే పోతన కాలనీ నుంచి సెంటినరీకాలని వరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి అంశంలోనూ కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ యూనియన్ కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టైషన్ శ్రీనివాస్ (జాయింట్ సెక్రటరీ), గడం తిరుపతి యాదవ్, ఎలాంకి రామారావు (సెంట్రల్ కార్యదర్శి), ఎన్. శ్రీనివాస రావు, సత్రం సమ్మయ్య (బ్రాంచ్ కార్యదర్శులు), సందేల కుమార్ (బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి), ప్రేమ్ కుమార్, టి. ప్రవీణ్ రెడ్డి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటే ఆయుధం

## - అంతర్గాంలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ అంతర్గాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి , తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి శ్యామలాదేవి కూడా ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ,“ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది” అని అన్నారు. రాజ్యాంగబద్ధంగా నిర్దేశిత సమయంలో గ్రామపంచాయతీ, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించడం అత్యంత అవసరం అని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరగకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులకు ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. గ్రామపంచాయతీ నుంచి జిల్లా పరిషత్ వరకు ప్రజాప్రతినిధులు ఎన్నిక కావడం ద్వారా మాత్రమే కేంద్ర నిధులు సమర్థవంతంగా వినియోగించబడతాయని, తద్వారా గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని జి. రాజేశం గౌడ్ స్పష్టం చేశారు.



# గ్రామాభివృద్ధికి తోడ్పడే వారిని గెలిపించాలి

## - ఎంపి ఈటల రాజేందర్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



గ్రామ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేసే వ్యక్తులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలిపించాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట, శాలపల్లి - ఇందిరానగర్ గ్రామాలలో సర్పంచ్ గా పోటీ చేసే కొడిగూటి ప్రవీణ్, మంతెన సుమలత విజయం కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి నేను విధంగా కష్టపడుతున్నానో ఇప్పుడు నేను బలపరిచిన అభ్యర్థులను మీరు గెలిపించడం ద్వారా వారు ఆయా గ్రామాలకు మేలు చేస్తారని ఆయన అన్నారు. అందరికి అండగా ఉండడానికి ఎన్నికల్లో పలువురిని బలపరిచానని, పోతిరెడ్డి పేట, శాలపల్లి - ఇందిరానగర్ గ్రామాల ప్రజలు వీరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆలోచించి నిజమైన ప్రజా సేవకులను గుర్తించాలని, అందుకే తాను తన ఆలోచనల మాదిరిగా పనిచేసే వ్యక్తులను నిలబెట్టానని, వారిని తనపై నమ్మకం ఉంచి గెలిపించాలని అన్నారు. హుజురాబాద్ మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధిలో తాను ఉన్నానని, తాను అభివృద్ధి కోసం తప్ప రాజకీయాల కోసం పనిచేయడం లేదనే విషయం ప్రజలందరికి తెలుసని అన్నారు. నిజమైన ప్రజా సేవకుడిని గెలిపించడం వల్ల ఆ గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు.

# ప్రశాంతంగా ఆల్ఫోర్స్ మాథమాటికల్ ఒలింపియాడ్ టెస్ట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో ఆదివారం మాథమాటికల్ ఒలింపియాడ్ టెస్ట్ ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు వివిధ పాఠశాలలకు చెందిన 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు 296 మంది విద్యార్థులు హాజరయ్యారని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అన్ని బ్రాంచ్ లలో మొత్తంగా 18,450 విద్యార్థులు హాజరయ్యారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఒలింపియాడ్ పరీక్ష ద్వారా విద్యార్థులలో గణితంపై ఆసక్తి పెంపొందించడం, తార్కిక ఆలోచనా శక్తిని అభివృద్ధి చేయడం, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని,పరీక్ష సందర్భంగా విద్యార్థులు ఎంతో క్రమ శిక్షణతో, ఆత్మ విశ్వాసంతో పరీక్షను రాశారని ఆయన అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలోనే సర్టిఫికెట్లు, మెడల్స్, స్కాలర్ షిప్స్ అందజేయనున్నట్లు ఆయన అన్నారు.



# ఆర్జీ-3 జిఎం ను సన్మానించిన వార్డ్ మెంబర్ ప్రదీప్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 నరేంద్ర సుధాకరరావుని పన్నూరు 4వ వార్డు మెంబర్ గా విజయం సాధించిన తన్నీరు ప్రదీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. జీఎం నరేంద్ర సుధాకరరావు కి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ వరుసగా రెండోసారి వార్డు మెంబర్ గా విజయం సాధించిన తన్నీరు ప్రదీప్ కు అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశించారు.

# మల్లన్న పల్లి సర్పంచ్ అభ్యర్థిగా పసునూటి శ్రీనివాస్‌ను గెలిపించండి

## - బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి - గ్రామ అభివృద్ధికి సహకరించండి

## - అధికార పార్టీ అండదండలతోనే అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ పథకాలన్నీ గడప గడపకు అందేలా చేస్తా

## - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**సూర్య, ఇల్లందకుంట**



అధికార పార్టీ అండదండలతోనే అభివృద్ధి సాధ్యమని కావున కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ప్రణవ్ బాబు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని మల్లన్నపల్లి, రాచపల్లి, వంతడుపుల, వాగొడ్డురామన్నపల్లి గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యుల తరఫున ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ మల్లన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పసునూటి శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించమని కోరారు. శ్రీనివాసును సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించుకుని గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను చేయించుకోమన్నారు. ముఖ్యంగా మినీ ఫంక్షన్ హాల్, వైకుంఠధామం వరకు రోడ్డు నిర్మాణ పనులు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డులు, ఆంజనేయస్వామి టెంపుల్ డెవలప్మెంట్, వాటర్ ప్లాంట్ , బతుకమ్మ ఘాట్ ఇలాంటి పనులన్నింటినీ చేపిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి పసునూటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రణవ్ బాబు వచ్చారంటేనే తన గెలుపు ఖాయమైనట్లని, తనకు ఒక్క అవకాశం ఇస్తే పల్లె అభివృద్ధికి శ్రామికుడిలా పనిచేస్తానని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ పెద్ది కుమార్, దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు, గూడెపు సారంగపాణి, ఎక్కటి సంజీవ రెడ్డి, వేముల రాజిరెడ్డి, గంధం రవీందర్, పసునూటి అన్వేష్, తోట రాజు, వేముల ప్రవీణ్ , బుధర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## - కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించండి

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**

గ్రామాల పల్లెల అభివృద్ధి అనేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండలంలోని నంచర్ల, బతికేపల్లి, పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో పల్లెలు నిర్వీర్యం అయ్యాయని, గ్రామాల్లో ఎవ్వరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,కొత్త రేషన్ కారులు గానీ మంజూరు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే నూతన రేషన్ కార్డులు,అర్హులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ దేనని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రెండు వందల యూనిట్ల లోపు ఉచిత కరెంట్,సబ్సిడీ మీద సిలిండర్ లాంటి పథకాలు అమలు చేశామని మిగిలిన రెండు గ్యారంటీ పథకాలను త్వరలో అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు ముంజ మహేశ్వరి మధుకర్, ఓరగల అరుణ శ్రీనివాస్, కుంటాల మహేశ్వరి గెలిపించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో తాగు,సాగు నీరు,విద్యుత్,డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ,తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి గోలి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో నుస్తులాపూర్ సర్పంచ్‌గా

# తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు విజయం

**- గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం... - నుస్తులాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తయారు చేస్తాం...**

**- రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం... - గెలిపించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు...**

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం...**

**- నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు...**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్‌గా తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆదివారం రాత్రి వరకు సాగిన ఓట్ల లెక్కింపులో 950 ఓట్ల మెజార్టీతో తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు గెలుపొందారు. ఈ సందర్భంగా తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అండగా నిలిచి ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించిన గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నుస్తులాపూర్ గ్రామాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో పెద్ద ఎత్తున నిధులు



తీసుకొచ్చి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తయారు చేస్తామని తెలిపారు. తమ విజయంలో నిరంతరం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు.. ప్రజలు అభిమానులు సన్నిహితులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేస్తామని సంధ్య శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలోనే నుస్తులాపూర్ అంటే అభివృద్ధిలో పేరు మార్మోగేలా నిరంతరం ప్రజల పక్షాన ఉండి పనిచేస్తామని తెలిపారు. ప్రజలు ఎల్లవేళలా ఏ ఇబ్బంది ఉన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ప్రజలు చూపిన ఆధర అభిమానాలను జీవితంలో మర్చిపోలేని వారి సేవలోనే నిరంతరం పాటు పడతానని సంధ్యా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. నుస్తులాపూర్ సర్పంచ్ గా విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సంధ్య శ్రీనివాసరావు తో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## ధర్మారం మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలంలో పంచాయితీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం నాడు ప్రశాంతంగా ముగిసింది. ధర్మారం మండలం లో మొత్తం 42447మంది ఓటర్లు ఉండగా అందులో 20869మంది పురుషులు కాగా 21575 మంది మహిళలు. 3 ఇతరులు ఉన్నారు. ఆదివారం జరిగిన పోలింగు లో 82.88 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకునట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైనప్పటికి చలి ప్రభావంతో ఓటర్లు రాకపోవడం తో 9 గంటల నుండి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లతో సందడి నెలకొంది. మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కింపు మొదలు పెట్టిన అధికారులు ఫలితాలు వెల్లడించారు మండలం లోని నాయకం పల్లి శైనేని రవి .బోట్లవనపర్తి సంఘ రంజిత్ .రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా మూల మంగ (బీ ఆర్ ఎస్). పైడిచింతలపెల్లి సున్నం రాజయ్య (kangres),గోపాల్ రావుపేట శంకసాని సౌజన్య (బి ఆర్ ఎస్),చామానాపెల్లి. వేల్పుల రేవతి (కాంగ్రెస్) కమ్మరిక్షణపేట తండా. లేవుద్య వాగ్యనాయక్,బుచ్చయ్య పల్లె. నేరెళ్ల వంశిక (కాంగ్రెస్),కటికేనపెల్లి చేపూరి లచ్చయ్య. (కాంగ్రెస్), కానం పెల్లి. కాల్వ సుగుణ. (కాంగ్రెస్),సాయంపేట. కూన శ్రావణి. (కాంగ్రెస్),పెరుకపల్లె గొల్ల క్రిష్ణా. బొమ్మారెడ్డి పల్లి. దార రాజు. రచ్చపెల్లి. సూర రజిత (కాంగ్రెస్). మల్లపూర్ మంద శ్రీనివాస్. నర్సింగపూర్ బంగుటపు కొమురయ్య. పత్తిపాక మందాల శ్రావణి . ధర్మారం ద్యాగెటి రాజేశ్వరి. కొత్తూరు భూక్యా సంగీత. కొత్తపల్లె బానోతు రాజానాయక్. న్యూ కొత్తపల్లి నందల మల్లేశంలు సర్పంచులు గా గెలుపొందారు.

## పంచాయతీలో పై చేయి... కాంగ్రెస్ దే...

**- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల హవా**

**- గట్టి పోటీ ఇచ్చిన గులాబీ పార్టీ మద్దతుదారులు**

**- పలు గ్రామాలలో సత్తా చాటిన స్వతంత్రులు**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట్ మండలంలో హోరాహోరీగా సాగిన రెండు విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది..ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎక్కువ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. బీఆర్ఎస్ తక్కువ సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈ ఎన్నికలు రసవత్తరంగా సాగాయి. ఈ రెండు పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేశారు. వారం రోజు ల పాటు ప్రచారాన్ని హోరెత్తించారు. పెద్ద మొత్తంలో ఎన్నికల్లో ఖర్చు చేశారు. కీలకమైన కులసంఘాలు, యువతను ఆకట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు.

**- 8 స్థానాల్లో కాంగ్రెస్ విజయం..**

**- విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్‌ల వివరాలు..**

1) చినూర్ గ్రామ సర్పంచ్ గా కంచనపల్లి మురళీమోహన్ గౌడ్,
2) పోచారం సర్పంచ్ గా నిరుడి సంజీవ్ రావు,
3) బొల్లారం సర్పంచ్ గా పెద్దయ్య గారి ప్రభ గౌడ్,
4) గోలి లింగాల సర్పంచ్ గా బుర్రకాయల రోజా,
5) జిలాల్పూర్ సర్పంచ్ గా నిజాంపేట శ్రీనివాస్ గౌడ్,
6) లింగంపల్లి కలాం సర్పంచ్ గా తడకంటి అనిత,
7) మాటూర్ సర్పంచ్ గా బిస్త భాగ్యశ్రీ,
8) జప్తి జనకంపల్లి సర్పంచ్ గా అక్కం వర్షిని,

**- 5 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం..**

**- విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ ల వివరాలు..**

1) గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ గా రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్,
2) చిన్న ఆత్మకూర్ సర్పంచ్ గా మిద్దంటి అనిత,
3) ధర్మ రెడ్డి సర్పంచ్ గా గుల్లపల్లి లక్ష్మి,
4) కన్నా రెడ్డి సర్పంచ్ గా పామగల సాయిలు,
5) వాడి సర్పంచ్ గా పోచమ్మల మహేందర్,

**- 1 బిజెపి స్థానం విజయం..**

1) బేగం చెరువు తండా సర్పంచ్ గా మలవత్ భాస్కర్,

**- 6 స్థానాల్లో స్వతంత్రులు..**

1) ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ గా ఉమ్మన గారి లక్ష్మి,
2) బంజారా తండా ముదురు నరేష్,
3) మాల్ తుమ్మెద సర్పంచ్ గా ఉప్పల సాయిలు,
4) మెల్లికుంట తండా సర్పంచ్ గా రమావత్ బాల్య,
5) వదల్ పర్తి సర్పంచ్ గా సత్య బోయిని పద్మ,
6) రాఘవపల్లి సర్పంచ్ గా నీల గంగమణి,

మండలంలో ఆయా గ్రామాల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ, గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు. కమలం పార్టీ మద్దతుదారులు ఈ ఎన్నికల్లో ఖాతా తెరవలేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ మండలంలో పంచాయతీ ఎన్నికలకు వచ్చే సరికి ఆ స్థాయి. లో సత్తా చాటలేకపోయింది. మరోవైపు ఏ పార్టీ మద్దతు లేకుండా సొంతంగా బరిలోకి దిగిన స్వతంత్రులు 6 చోట్ల విజయం సాధించడం గమనార్హం. ఆయా గ్రామాల్లో అభ్యర్థికి ఉన్న మంచి పేరుతో విజయం సాధించినట్లయింది. గ్రామాల ప్రజలు పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిని గెలిపించడం గమనార్హం.

## ప్రజాసేవకు అండగా నిలబడండి

**- పోచారం భాస్కర్ రెడ్డి.**

**సూర్య బాన్సువాడ రూరల్**



గ్రామ అభివృద్ధి, ప్రజాసేవనే లక్ష్యంగా పనిచేయగల నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సూచించారు. బాన్సువాడ మండలం తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి మంచి చేసే ఆశయంతో ముందుకు వస్తున్న మ్యాడ అనసూయ గోపాల్ రెడ్డిని ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు.ఆదివారం తిరుమలాపూర్ గ్రామంలో మ్యాడ అనసూ యకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామానికి ప్రశాంతమైన, సమన్వ యపూర్వక పాలన అవసరమని అన్నారు. గతంలో గ్రామంలో జరిగిన వివాదాలు, పంచాయతీల పేరుతో మధ్యవ ర్తిత్వాలు, వాటి వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, మళ్లీ అలాంటి పరిస్థి తులు రావద్దన్నదే ప్రజల ఆకాంక్షగా మారిందని తెలిపారు.గ్రామాన్ని విడదీసే రాజకీయాలు కాకుండా, అందరినీ కలిపే నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నా రని భాస్కర్ రెడ్డి అన్నారు. పదవుల కోసం కాదు, సేవ కోసం ముందుకు వచ్చిన అభ్యర్థికే ప్రజలు అవకాశం ఇవ్వాలన్న భావన గ్రామమంతా వ్యక్తమ వుతోందని చెప్పారు. ఈ క్రమంలో వివాదా లకు దూరంగా ఉండే కుటుంబంగా గుర్తింపు ఉన్న అనసూయమ్మ గ్రామ పాలనకు సరైన ఎంపికగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు.మ్యాడ అనసూయ కుటుంబం గత ముప్పై ఏళ్లుగా గ్రామ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తోందని, ప్రజలకు ఎప్పుడూ అందు బాటులో ఉండే కుటుంబంగా మంచి పేరు సంపా దించుకుందని భాస్కర్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆమె ఆలోచనలకు ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ ఎన్నికలు వ్యక్తుల మధ్య పోటీగా కాకుండా, గ్రామ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం అని పేర్కొన్న భాస్కర్ రెడ్డి, ప్రశాంతత, విశ్వాసం, అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అనసూయమ్మను గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా క్రిటి కల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టిం గ్‌ను జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండ లాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు.సెంటర్ లోని సిబ్బందికి సూచ నలు చేశారు.పరిశీలనలో డీపీఓ షరీఫుద్దిన్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలింగ్ శాతం 84.41

**- మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల పోలింగ్ 84.41 శాతం నమోదు అయింది. బోయిన పల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, పోల్ అయ్యాయి. మధ్యా హ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.

**-మండలాల వారిగా ఓటర్లు... నమోదు అయిన పోలింగ్ శాతం...**

ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండ లం మర్తనపేటలో మాజీ సర్పంచ్ గొట్టె రామచంద్రం తల్లి లక్ష్మీ ఇటీవల మర ణించిగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్య లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షు డు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంశీ, సర్పంచ్ దీప, ఉప సర్పంచ్ పునీత్ ఉన్నారు.